ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.06.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 2026 నాటి రెండవ రక్షణ పురస్కార ప్రదానోత్సవంలో శౌర్య పురస్కారాలు ప్రదానం చేశారు.

2. భారత్- ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని , అంతర్జాతీయ భాగస్వామ్యాల నిర్మాణానికి ఇది సరైన అవకాశమని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

3. దేశంలో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి ఆరోగ్య సేవలను విస్తరిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేశామని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు.

4. పశ్చిమ బెంగాల్ , సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ.. భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది.

5 . US ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ రన్నరప్‌గా నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.

## EARLY PREZ- GALLANTARY AWARDS

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 2026 నాటి రెండవ రక్షణ పురస్కార ప్రదానోత్సవంలో శౌర్య పురస్కారాలు ప్రదానం చేశారు. ఎయిర్ మార్షల్ తరుణ్ చౌదరి, లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్‌ష్ణే, లెఫ్టినెంట్ జనరల్ వికాస్ రోహెల్లా, లెఫ్టినెంట్ జనరల్ హర్బిందర్ సింగ్ వాం ద్రా, లెఫ్టినెంట్ జనరల్ మోహిందర్ పాల్ సింగ్‌లు 'అతి విశిష్ట సేవా మెడల్' అందుకున్నారు. సరిహద్దుల్లో ఉగ్రవాదం, తిరుగుబాట్లను అణచడంలో సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందజేశారు. వైమానిక , నౌకాదళ కార్యకలాపాలు , మానవతా దృక్పథంతో చేపట్టిన సహాయక చర్యలలో ప్రదర్శించిన అసమాన శౌర్యాన్ని కూడా ఈ సందర్భంగా పురస్కారాలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రభృతులు పాల్గొన్నారు.

NSD

## JITENDRA SINGH-BRICS CCI

భారత్- ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని , అంతర్జాతీయ భాగస్వామ్యాల నిర్మాణానికి ఇది సరైన అవకాశమని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. బ్రిక్స్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య ప్రతినిధి బృందం ఈ రోజు న్యూఢిల్లీలో మంత్రితో సమావేశమైంది. ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, ఎమర్జింగ్ టెక్నాలజీస్, పరిశోధనలలో బ్రిక్స్ , బ్రిక్స్ ప్లస్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై వారు చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ సింగ్ మాట్లాడుతూ.. అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, డీప్ టెక్నాలజీ రంగాలలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించిందని అన్నారు. భారతదేశ ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్దిష్ట ప్రతిపాదనలతో కలిసి పనిచేయాలని - బ్రిక్స్ ప్రతినిధి బృందాన్ని కోరారు.

NSD

## PM - SEYCHELLES VISIT

తన సీషెల్స్ పర్యటన ఎంతో ఫలప్రదంగా సాగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. తమపై చూపిన ఆదరాభిమానాలకు గానూ సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీకి, అక్కడి ప్రభుత్వానికి, ప్రజలకు మోదీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
గత యాభై ఏళ్లుగా ఇరు దేశాల మధ్య నమ్మకం, పరస్పర పురోగతితో సంబంధాలు కొనసాగాయని, రాబోయే యాభై ఏళ్లు ఆవిష్కరణలు, సుస్థిరత, ఉమ్మడి శ్రేయస్సుకు చిహ్నంగా నిలుస్తాయని సామాజిక మాధ్యమంలో ఆయన తెలిపారు.

## RAJNATH - DRDO

రక్షణ రంగంలో కొత్త నిబంధనల వల్ల- సరికొత్త సాంకేతికత, వ్యవస్థల ఉత్పత్తి, సైన్యంలోకి వాటి చేరిక వేగవంతం అవుతుందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈ రోజు ఆయన DRDO ఆర్థిక అధికారాల వికేంద్రీకరణ నిబంధనలను విడుదల చేశారు. వివిధ స్థాయిలలో క్రియాశీల అధికారాలను పెంచడం , ప్రయోగాలు, పరీక్షల కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం వంటి కీలక మార్పులు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్.. ఈ నిబంధనల వల్ల పరిశ్రమలు , విద్యాసంస్థలతో భాగస్వామ్యాన్ని పటిష్టం చేస్తూ 'ఆత్మనిర్భర్ భారత్ ', రక్షణ సన్నద్ధతకు దోహదపడుతుందన్నారు. వ్యూహాత్మక పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల సమర్థత , జవాబుదారీతనం, సకాలంలో అమలును పెంచడానికి సంస్కరణలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ సిబ్బంది అధిపతి జనరల్ S.N రాజా సుబ్రమణి, DRDO చైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

NSD

## HEALTH CONFERENCE- NADDA

దేశంలో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయి ఆరోగ్య సేవలను విస్తరిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేశామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా

తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 16వ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ సదస్సులో ఆయన మాట్లాడుతూ... మంత్రి ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే తొలి కేంద్రాలుగా దేశవ్యాప్తంగా లక్షా 86 వేల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ప్రాథమిక, ద్వితీయ వైద్య కేంద్రాల అనుసంధానాన్ని మెరుగుపరిచామన్నారు. అలాగే వెనుకబడిన, వైద్య సేవలు సరిగ్గా అందని జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి.. దేశంలో కొత్తగా 23 ఎయిమ్స్ ,157 కంటే ఎక్కువ వైద్య కళాశాలలను నిర్మించి తృతీయ శ్రేణి వైద్య సంరక్షణను బలోపేతం చేశామని నడ్డా వివరించారు.

BYTE JP NADDA

NSD

**IMD-WEATHER**

పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ.. భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్ ' జారీ చేసింది. రాబోయే 2-3 రోజుల్లో నైరుతి రుతుపవనాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ వైపు మరింత ముందుకు సాగడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఆ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కేరళలలో, అలాగే రాబోయే మూడు రోజుల్లో బీహార్, ఒడిశా, కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని తెలిపింది. అండమాన్ నికోబార్, జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్ పరిసరాల్లో రేపటి వరకు ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లు పడతాయని

హెచ్చరించింది. అలాగే ఢిల్లీ, హర్యానా, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో రేపటి వరకు వడగాల్పులు వీచే అవకాశం ఉందని కూడా IMD తెలిపింది.

NSD

**US OPEN - BADMINTON**

యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ రన్నరప్‌గా నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ రోజు జరిగిన ఫైనల్ పోటీలో చైనీస్ తైపీకి చెందిన సు లీ-యాంగ్ చేతిలో 15-21, 21-16, 9-21 స్కోర్‌తో శ్రీకాంత్ ఓటమి పాలయ్యారు. ఆయన చివరిసారిగా 2017లో బిడబ్ల్యుఎఫ్ సూపర్‌సిరీస్ కింద ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పటివరకు ఆయనకు అంతర్జాతీయ టైటిల్ దక్కలేదు.

NSD

CHIRAG PASWAN:

దేశ సమగ్ర అభివృద్ధికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన ప్రస్తుత కాలపు అవసరమని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. ఇది రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు, యువతకు సుస్థిర వృద్ధిని చేకూరుస్తుందని ఆయన అన్నారు. యువత ఉద్యోగాలు వెతికేవారిగా కాకుండా , ఉద్యోగాలను సృష్టించేవారిగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. పర్భణీలోని వసంతరావ్ నాయక్ మరాఠ్వాడా కృషి విద్యాపీఠ్ ఫుడ్ టెక్నాలజీ కాలేజీలో, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తుల పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద ఏర్పాటు చేసిన కామన్ ఇంక్యుబేషన్ సెంట ర్ ను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. పంట చేతికొచ్చినతర్వాత జరిగే నష్టాలను తగ్గించాల్సిన అవసరం ఉందని , వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడానికి ఫుడ్ ప్రొసెసింగ్ ప్రోత్సహించాలని ఆయన పునరుద్ఘాటించారు.

**EARLY PREZ- GALLANTARY AWARDS**

President Droupadi Murmu presented the Gallantry Awards at second Defence Investiture Ceremony at Rashtrapati Bhavan this evening. Air Marshall Tarun Chaudhary, Lieutenant General Neeraj Varshney, Lieutenant General Vikas Rohella, Lieutenant General Harbinder Singh Vandra and Lieutenant General Mohinder Pal Singh were awarded Ati Vishisht Seva Medal. Vice President CP Radhaskrishnan, Defence Minister Rajnath Singh along with other Union Ministers and senior officials of armed forces were also present on the occasion. These awards are given in recognition of exceptional acts of bravery by personnel of the Armed Forces, Central Armed Police Forces and other security agencies. The awards reflects India’s continuing battle against terrorism, insurgency and hostile threats across Jammu and Kashmir, the Northeast and along the country’s borders, while also recognising acts of extraordinary courage in aviation, maritime operations and humanitarian missions.

**<><>AMAN/1744**

**JITENDRA SINGH-BRICS CCI**

BRICS Chamber of Commerce and Industry (BRICS CCI) delegation today called on Science and Technology Minister Dr Jitendra Singh in New Delhi. The meeting focused on strengthening industry-led global engagement and collaboration across the BRICS and BRICS Plus ecosystem through innovation, StartUps, emerging technologies, research collaboration and entrepreneurship. Addressing the meeting, Dr Singh said that India's growing stature as a global innovation hub and its leadership in

emerging technologies provide an ideal opportunity for industry organisations to build stronger international partnerships that contribute to national growth and global development. He said that the country has witnessed remarkable progress in sectors such as Space, Biotechnology, Artificial Intelligence, Nuclear Energy and Deep Technology, opening new avenues for global collaboration. Dr Singh also encouraged the Chamber to deepen its engagement with the wider BRICS ecosystem through sector-specific meetings, innovation forums and thematic engagements. He also invited the Chamber to identify focused areas of cooperation aligned with India's scientific and technological priorities and develop sector-specific proposals that could facilitate productive engagement with the concerned departments and institutions.During the meeting BRICS CCI also shared its ongoing initiatives aimed at promoting entrepreneurship, innovation, trade facilitation, women-led enterprises, research collaboration and business networking among BRICS and BRICS Plus ecosystem.

**<><>SAUMYA/AMAN/1709**

**PM - SEYCHELLES VISIT**

Prime Minister Narendra Modi today said that his visit to Seychelles has been filled with substantive outcomes that will boost the India-Seychelles friendship. In a social media post, the Prime Minister said that during the past fifty years, the relationship between the two countries have been marked by deep trust and shared progress, while the next fifty years will be defined by innovation, sustainability and shared prosperity. He also expressed happiness on attending the National Day celebrations, that

marks 50 years of Independence of Seychelles. He also thanked the President of Seychelles, Dr. Patrick Herminie, the Government and people of Seychelles for their affection.

**<><><> VISHNU/BISHAL/1607**

**RAJNATH - DRDO**

Defence Minister Rajnath Singh today released the Delegation of Financial Powers to DRDO (DFP-2026), a major reform to enhance efficiency, accountability, and timely execution of strategic Research and Development projects in New Delhi. On the occasion, Mr Singh said that the DFP-2026 will facilitate faster production and induction of systems, platforms and technologies emerging from the research and development ecosystem into the Defence Forces. The Defence Minister added that the new framework will foster stronger collaboration with the industry and academia, reinforcing the vision of Aatmanirbhar Bharat. He also said that the revised framework will contribute to enhanced self-reliance in defence technologies and strengthen the nation's defence preparedness. The Ministry of Defence said that the DFP-2026 aims to significantly enhance functional empowerment at various levels within the Department of Defence. It added that the revised framework addresses several critical requirements, including dedicated financial provisions for trial campaigns, tests and evaluation activities and others.

**HEALTH CONFERENCE- NADDA**

Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda today said the government has significantly strengthened the country's

healthcare system by expanding primary, secondary and tertiary healthcare services. Addressing the 16th Conference of the Central Council of Health and Family Welfare in New Delhi., Mr Nadda said 1.86 lakh Ayushman Arogya Mandirs have been established as the first point of contact between citizens and the healthcare system. He said that government has improved linkages between primary and secondary healthcare to ensure better continuity of treatment. Mr Nadda added that tertiary healthcare has also been strengthened with the establishment of 23 new AIIMS and over 157 medical colleges across the country, particularly in underserved and backward districts.

**BYTE- JP NADDA**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red colour warning for very heavy rainfall with isolated extremely heavy rainfall over Sub Himalayan West Bengal and Sikkim for today. The Met Department has said that conditions are favourable for further advance of southwest monsoon into parts of Gujarat, Madhya Pradesh, Chhattisgarh, Jharkhand, Bihar, Uttar Pradesh and Uttarakhand during the next two to three days. Heavy rainfall to very heavy rainfall is also expected over parts of Arunachal Pradesh, Assam, Meghalaya, Kerala and Mahe for the next two days. According to IMD, places over Bihar, Chhattisgarh, Madhya Maharashtra, Madhya Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha and Coastal Andhra Pradesh are expected to experience heavy rainfall for the next three days. Similar conditions are expected over

Coastal Karnataka, Konkan, Goa, Lakshadweep, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana and Vidarbha till Thursday. The Met Department has predicted thunderstorms and lightning over Andaman and Nicobar Islands, Uttarakhand, East Rajasthan, East Uttar Pradesh, Jammu and Kashmir, Ladakh, Jharkhand and Himachal Pradesh till tomorrow. Meanwhile, heat wave conditions are likely to prevail over Delhi, Bihar, Haryana, Chandigarh, and Uttar Pradesh till tomorrow.

**US OPEN - BADMINTON**

In Badminton, Indian shuttler Kidambi Srikanth secured the silver medal in the men's singles event at the US Open today, after finishing as runner-up in the final. Srikanth went down against Chinese Taipei's Su Li-yang in a hard fought three-game contest, losing 15-21, 21-16, 9-21 in the finals. The defeat also extended Srikanth's wait for a BWF title, as his last international title came at the French Open in 2017 during the BWF Superseries era. **<><><> RUPESH/ NET/1659 HRS**